ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 18-05-2025 పేజీలు : 5

# పశువుల పెంపకానికి ప్రోత్సాహం



5 లో..

-ఎన్ఎల్ఎం కింద రాయితీపై రుణాలు మంజూరు - ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల ఆహ్వానం - అవగాహన లేమితో నామమాత్రపు స్పందన

జగిత్యాల, మే 17: రోజురోజుకూ పెరుగుతున్న మాంసం వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని పశువుల పెంపకానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మాంసం ఉత్పత్తిని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. పశువులతో పాటు మేత, దాణ లభ్యతను పెంచేందుకు జాతీయ పశు సంపద మిషన్ (ఎన్ఎల్ఎం) ద్వారా రుణ అవకాశం కల్పిస్తోంది. పశువుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(ఎన్ఎల్ఎం) ద్వారా రుణాలను మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, పొటేళ్లు, నాటు కోళ్లు, పుంజులతో పాటు పశుగ్రాసం, దాణా పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహం కల్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైన ఈ పథకాన్ని పశు సంవర్థక శాఖ అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. పశువుల పెంపకానికి ఆసక్తి ఉన్న వారికి సబ్సిడీపై రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తోంది.ఎన్ఎల్ఎం పథకం ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు సబ్సిడీని మంజూరు చేస్తుంది. లబ్ధిదారుడికి విడతల వారీగా సబ్సిడీ అందించనున్నారు. యూనిట్ నెలకొల్పిన తర్వాత సబ్సిడీ వచ్చే వరకు రాష్ట్ర పశు సంవర్థక శాఖ పర్యవేక్షిస్తుంది. యూనిట్ స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# ఇబ్బందులు పెడుతున్నారు న్యాయం చేయండి సారు

- రైతు అంగీకారం లేనిదే ఆ భూమిలో ఎలాంటి పనులు చేయరాదు..
- రైతులను భయభ్రాంతులకు గురిచేసి పనులు మొదలు పెడితే సహించేది లేదు..
- పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి

పర్వతగిరి, మే 17 (ప్రజాజ్యోతి):
పర్వతగిరి మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం ఎలాంటి సమాచారం లేకుండా పట్టా భూమిలో రోడ్డు పనులెలా చేస్తారంటూ ప్రశ్నించినందుకు రైతుకుటుంబాన్ని పోలీస్ స్టేషన్కు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ నుండి తూము గుండా వెళ్లే పంట కాలువకు ఓ గుత్తేదారు రోడ్డు, కాలువ మరమ్మతుల పనులు చేపట్టేం దుకు టెండర్ పొందారు.

మిగతా 4లో...



# వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

## అధికారులకు మంత్రి సీతక్క క్లాస్



హైదరాబాద్: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు.

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం



**టేకుమట్ల మే 17 ప్రజాజ్యోతి న్యూస్:**
మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇటీవల మదనంపోచమ్మ విగ్రహ ప్రతిష్టపనా కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు వివిధ కులవృత్తుల వారికి బట్టలు పెట్టి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిన ఆలయ నిర్మాణం, విగ్రహ దాత అంకల్లా వనిత స్వామి.అనంతరం పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు.ఆ పోచమ్మ తల్లి వారిని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లంగా చూడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో కారోబార్ రవి.సఫాయి అసాల సంపత్.పంప్ ఆపరేటర్ కుమార్,మొగిలి, సదయ్య,రాజలాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ నూతన కమిటీ

**అధ్యక్షుడిగా గందె వెంకటేశ్వర్లు.**

**పరకాల,మే18,ప్రజాజ్యోతి:**పరకాల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్ లో శుక్రవారం రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్స్ పేస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ, కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





## హనుమాన్ భక్తులకు తడిబిక్ష ఏర్పాటు చేసిన తహశీల్దార్ గిరిబాబు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సతీష్**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లె గ్రామంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ తహశీల్దార్ గిరిబాబుతడిబిక్ష(అన్నదానం)ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో వెంకటాపూర్ఎస్సై జక్కుల సతీష్,ట్రైనీ ఎస్సై జగదీష్ రెడ్డిలు పాల్గొని తహశీల్దార్ గిరి బాబుతో కలిసి హనుమాన్ భక్తులకు అన్నదానం నిర్వహించారు.అంతకు ముందు తహశీల్దార్ గిరి బాబుతో పాటు ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డిలు గురు స్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు స్వామి వారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలను తహశీల్దార్ గిరిబాబుతో పాటు ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డిలకు అందజేశారు.కాగా,తడిబిక్ష సందర్భంగా హనుమాన్ భక్తులు ఆలయం వద్ద చేపట్టిన శ్రీరామనామ స్మరణ గ్రామంలో మారుమ్రోగింది.తడిబిక్ష అనంతరం అధికారులు హనుమాన్ భక్తులకు పొడి బిక్ష సైతం ఏర్పాటు చేశారు. హనుమాన్ భక్తులకు పూలు పండ్లతో పాటు సంభావన అందజేశారు.అనంతరం తహసిల్దార్ గిరిబాబు, ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డి మాట్లాడారు.హనుమాన్ దీక్ష తీసుకోవడం వల్ల భక్తిభావం పెరుగుతుందని అన్నారు. హనుమాన్ భక్తులకు తడి బిక్ష ఏర్పాటు చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పల్లె హనుమాన్ భక్తులు, గ్రామస్తులు,పోలీస్,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్, బి ఆర్ ఎస్ నాయకులు





**రాయపర్తి, మే 17, ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారము వరంగల్ జిల్లా రాయపర్తి'మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మచ్చ శివరాజ్ సోదరి మచ్చ శ్రీదేవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శని వారంవారి కుటుంబలను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి మండల బిఆర్ఎస్ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను పంపిణి చేసినారు. అలాగే రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇమాంబి అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి నిత్యవసరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు గుడ్ల గురునాథం, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, మచ్చ శ్రవణ్ కుమార్, ఐత జంపి, మైస వెంకటేశం, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుండి జారిపడ్డ గీత కార్మికుడు

**తీవ్ర గాయాలు. ఆసుపత్రికి తరలింపు పరిస్థితి విషమం**

**రాయపర్తి, మే 17, ప్రజా జ్యోతి:**
మండలంలోని. మోరిపిరాల గ్రామంలో శుక్రవారంప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడిన నాగపురి శ్రీను అనే గీత కార్మికుడికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విష మించడంతో హుటాహుటిగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం మోరిపిరాల రెవెన్యూ గ్రామము ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన నాగపురి శ్రీను తండ్రి రాములు రోజువారి తన వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం 05:30 గంటల ప్రాంతంలో తాటిచెట్టు పైకి ఎక్కి కల్లు తీస్తుండగా అకస్మాత్తుగా మోకు జారడంతో తాటి చెట్టు పై నుండి జారుతూ కింద పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలు అయినటువంటి శ్రీనును తోరూర్ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో హనుమకొండ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అన్నారు. ఈ సందర్భంగాశ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించిన గౌడ సంఘం నాయకులు.ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా శ్రీను ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఎల్లగౌడ్. నాగపురి. సోమయ్య . యాకయ్య గౌడ్. నాగపురి అశోక్ గౌడ్. తాళ్లపల్లి మల్లేష్ గౌడ్. నాగపురి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బినామీ పేరుతో సీఎంఆర్ఎఫ్ చెక్ కాంగ్రెస్ యూత్ లీడర్ డ్రా

**-ఆరోపించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మానబోయిన వేణు**

**కొత్తగూడ మే 17 ప్రజా జ్యోతి:**
పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు గోల్ మాల్ పై కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో కొంతమంది నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారు. పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పైన మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పిన మంత్రి సీతక్క తన నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు. అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన అమాయకుడైన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5000 ఇచ్చి 40 వేల రూపాయలు తనకు తెలియకుండా కొట్టేసాడని ఆరోపించాడు. ఇప్పటికైనా బాధితునికి న్యాయం జరగాకపోతే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాధితులతోని మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.అదే విధంగా మండలంలో రోడ్డు వర్కులు బ్రిడ్జి నిర్మాణాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు నాసిరకంగా పనులు చేసి బిల్లు డ్రా చేస్తున్నారు. వీరికి అధికారులు సహకరిస్తున్నారు. ఇటు విషయం పైన విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలని జిల్లా కలెక్టర్ కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్. భూపతి తిరుపతి.అజ్మీర రవి నాయక్. సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి.మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న.దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# కామారంలో వైభవంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర



**ఆత్మకూరు, మే 17 (ప్రజాజ్యోతి)::** ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో శ్రీ హనుమాన్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతా రామ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు శనివారం హనుమాన్ మాలాధారణ కమిటీ భక్తులు హనుమాన్ మాల గురు స్వామి కందుకూరి నరేష్ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళలు, కొబ్బరికాయలతో మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ స్వామి వారి శోభాయాత్ర విజయవంతం చేశారు. శోభాయాత్రకు గ్రామస్తులు తరలివచ్చి ఎంతో ఆసక్తితో తిలకించారు. ప్రజలు ఆరోగ్యాలతో, పాడిపంటలతో, వృత్తి వ్యాపారాలతో, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రతి సంవత్సరం ఆనవాయితీగా మాల ధారణ ఇరుముడికి ముందు సమయంలో జరపడం అత్యంత విశేషం. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల స్వాములు, లక్కర్సు డబ్బా రాజు, లక్కర్సు నరేష్, చెక్క రంజిత్, అట్ల రాజు, గోల్కొండ రాజ్ కుమార్, నాగరాజు, లక్కర్సు దేవేందర్, కుమారస్వామి, మాలధరణ స్వాములు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చలో కరీంనగర్ హిందూ ఏక్తాయాత్రకు వేలాదిగా తరలిరండి

### బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి మే 17 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్తుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మే 22 గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ప్రతి గ్రామాల నుండి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది దీనిని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ. హిందువులు ఏకం అయ్యే సమయం ఆసన్నం అయినది కావున హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ లో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర మే 22 గురువారం రోజున ప్రతి ఒక్క హిందువు సాయంత్రం 4 గంటల వరకు కరీంనగర్ వైశ్య భవన్ కు చేరుకొని హిందూ ఏక్తాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని మరియు హిందూ మనుగడను చాటుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానీ పత్రిక విలేకరుల సమక్షంలో తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య, జనగాం కిష్టయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్, ఆడెపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్. మధుకర్ రావు, ఠాకూర్ శ్యాంసింగ్, అల్లి కుమార్, రమణాచారి ఎర్రోళ్ల రాజు, మధుకర్ రెడ్డి, పోలు నరేష్, మాట్ల జయేందర్, సాయి తేజ, కిరణ్, అశోక్, శ్రీకాంత్, మంతుర్తి తిరుపతి, విజయ్ కుమార్, సూర్యనారాయణ కోడెం రమేష్,గడ్డం నరేష్, తంగళ్లపల్లి శ్రీనివాస్, బొక్కలపాటి కుమార్, గొర్రె అరవింద్, శ్రీనివాస్, నాగరాజు, రమణారెడ్డి, విజయ్ కుమార్, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను, ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు

### -పౌరసత్వం గురించి మాట్లాడి నైతిక విలువలు కోల్పోతున్న కృష్ణమూర్తి
### -మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజుల నాయక్



**పాలకుర్తి మే 17 / ప్రజా జ్యోతి /** కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే మామిడాల అనోసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను వ్యక్తిగతమైన విమర్శలు చేస్తే సహించేది లేదని, పౌరసత్వం గురించి మాట్లాడి నైతిక విలువలు కోల్పోతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది కృష్ణమూర్తి ని ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, చైర్ పర్సన్ మంజుల నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధితో సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో అమెరికాను వదిలి 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజా సంక్షేమానికి యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు సేవ చేస్తున్నారని 2023 ఎన్నికల వరకు పెద్ది కృష్ణమూర్తి దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పనిచేశాడని, చిల్లర రాజకీయాలు చేయడం వల్లనే పార్టీ సస్పెండ్ చేసిందని తెలిపారు. ఎన్నికలప్పుడు గుర్తుకురాని పౌరసత్వం ఇప్పుడెలా గుర్తుకు వస్తుందని విమర్శించారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్షాల మైకంలో పడి పెద్ది కృష్ణమూర్తి చిల్లర రాజకీయాలు చేస్తూ విమర్శలకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలిపారు. దిగజారుడు రాజకీయాలు మానుకొని, తప్పులను సరిదిద్దుకొని పార్టీకి కట్టుబడి పని చేయాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరినప్పటికీ పెద్ది కృష్ణమూర్తి లో ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. వారిపై విమర్శలు పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉన్న యువత పెద్ద కృష్ణమూర్తి మాయమాటలకు పక్కదారి పడుతూ విమర్శలకు దిగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, అద్దూరి రవీందర్ రావు, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, కొడకండ్ల మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు అందే శ్రీ వర్ష, నాయకులు బిక్షపతి, ఎండి సలీం, అందేయాకయ్య, పెనుగొండ రమేష్, బెల్లి దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మనోవేదనతో వృద్ధురాలి మృతి



**చిట్యాల(ప్రజాజ్యోతి)మే 17:** కొడుకుల వేధింపులు తట్టుకోలేక వృద్ధురాలు గుండెపోటుతో మృతి. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని ఓడితల గ్రామానికి చెందిన కుసుమ భారతమ్మ( 63) గత పది రోజుల క్రితం తన కొడుకులు కొట్టార ని తనకు ఉన్న నాలుగు గంటల భూమి రాసి ఇవ్వాలని వేధిస్తుండడంతో కనీస జీవనోపాధి లేక నిస్సహాయ స్థితిలో ఉన్న భారతమ్మ న్యాయం చేయాలని కోరుతూ చిట్యాలపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం జరగలేదని తీవ్ర మనస్థాపానికి గురై శనివారం గుండెపోటుతో మృతి చెందినట్లు కూతుళ్లు గ్రామస్తులు తెలిపారు.

# పిడుగు పడి పాడి ఆవు మృతి



**భీమదేవరపల్లి మే 17 ప్రజా జ్యోతి...** పిడుగు పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుని కథనం ప్రకారం ముస్తాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజిరెడ్డి రాజవ్వల పాడి ఆవు పిడుగు పడి మృతి చెందడంతో బాధితులు రోదిస్తున్నారు. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి ఆవు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. లేగదూడ మృతి



**పర్వతగిరి, మే 17 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని కమ్మలకుంట తండా లో వ్యవసాయానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ భూమికి జానెడు ఎత్తులో బిగించారు. కమ్మల కుంట తండా గ్రామానికి చెందిన బానోతు రమేష్ తండ్రి మన్సింగ్ పెంచుకుంటున్న లేగ దూడ ప్రమాదవశాత్తు విద్యుత్తు తగిలి మృతి చెందింది. స్థానికుల వివరాల ప్రకారం ఓ రైతు వ్యవసాయ మోటార్ల కోసం ఈ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసుకున్నారు. ప్రమాదకరంగా ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా పట్టించుకోకుండా కొద్ది రోజుల క్రితం ఇదే ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించి కొత్త ఫోల్ నాటి వెళ్లారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈరోజు పెంచుకుంటున్న దాదాపు 20వేల విలువగల లేగ దూడ విద్యుత్ ఘాతంతో మృతి చెందిందని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ను తగిన రీతిలో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అన్నారు.

# చికిత్స పొందుతూ యువకుడు మృతి

### గణపురంలో విషాదం



**గణపురం ప్రజాజ్యోతి మే 17:** గణపురం మండల కేంద్రానికి చెందిన అల్లెపు హరీష్ (26) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మార్చి 1 న రేగొండ మండలం రామన్నగూడెం తండా మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కాగా హరీష్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. అనంతరం ఎంజీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు హరీష్ కు భార్య అశ్విక కుమారుడు ఉన్నారు. హరీష్ మృతితో మండల కేంద్రంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# రాబోయే రోజుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని

### స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి





**నెక్కొండ, మే 17:**

నెక్కొండ మండలం గుండ్రపల్లి లోని ప్రధాన చెరువు కట్టపై ఉన్న దారి వాహనదారులకు శాపంగా మారింది. ఇరుకుగా ఉండటంతో పాటు, ప్రమాదకరమైన మూలమలుపులు ఉండటంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గుండ్రపల్లి చెరువు కట్టపై ఉన్న దారి చాలా ఇరుకుగా ఉండటంతో రెండు వాహనాలు ఒకేసారి వెళ్లడానికి వీలు లేకుండా ఉంది. అంతేకాకుండా, దారి పొడవునా అనేక ఊహించని మలుపులు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం కష్టంగా మారుతోంది. ఒకవైపు లోతైన చెరువు, మరోవైపు దిగువకు జారే ప్రదేశం ఉండటంతో చిన్నపాటి పొరపాటు జరిగినా ప్రమాదం తప్పేలా లేదు.గత కొద్ది కాలంగా ఈ ప్రాంతంలో చిన్న తరహా ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల ఒక ఆటో మరియు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనగా పలువురికి గాయాలయ్యాయి అని స్థానికులు వెళు తున్నారు . రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడం మరియు వర్షాల కారణంగా దారి మరింత జారుడుగా మారడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది.ఈ సమస్యపై గ్రామస్తులు మరియు వాహనదారులు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిని కొంచెం వెడల్పు చేయాలని లేదా ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.“ఈ దారి చాలా ప్రమాదకరంగా ఉంది. ప్రతిరోజు ఏదో ఒక భయంతో ప్రయాణించాల్సి వస్తోంది. స్థానిక ఎమ్మెల్యే సంబంధిత అధికారులు స్పందించి ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి, గుండ్రపల్లి చెరువు కట్టపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మరియు వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇబ్బందులు పెడుతున్నారు న్యాయం చేయండి సారు

**- రైతు అంగీకారం లేనిదే ఆ భూమిలో ఎలాంటి పనులు చేయరాదు..**

**- రైతులను భయభ్రాంతులకు గురిచేసి పనులు మొదలు పెడితే సహించేది లేదు..**

**- పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి**



**పర్వతగిరి, మే 17 (ప్రజాజ్యోతి):**

పర్వతగిరి మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం ఎలాంటి సమాచారం లేకుండా పట్టా భూమిలో రోడ్డు పనులెలా చేస్తారంటూ ప్రశ్నించినందుకు రైతుకుటుంబాన్ని పోలీస్ స్టేషన్కు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ నుండి తూము గుండా వెళ్లే పంట కాలువకు ఓ గుత్తేదారు రోడ్డు, కాలువ మరమ్మతుల పనులు చేపట్టేం దుకు టెండర్ పొందారు. ఈక్రమం మంలో రైతుల అభిప్రాయాలు, అభ్యంతరాలు తీసుకోకుండానే పనులు మొదలెట్టారు. దీంతో గరుగు మల్లేశం అనే యువ రైతు నా భూమిలో రోడ్డు ఎలా వేస్తారంటూ కుటుంబ సభ్యులతో సహా పనులను అడ్డుకు న్నారు. ఈక్రమంలో గుత్తేదారు అను చరుల సమాచారం మేరకు మల్లేశం దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్థానిక రైతులు, ఎస్సై ప్రవీణ్ సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు రోడ్డు పనులు పరిశీలిం చారు. ఇదే విషయమై శనివారం రోజు వంటకాలువతో పాటు రోడ్డు పనులు కావాలి అనుకునే రైతులు తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి తహసిల్దార్ వెంకటస్వామికి రోడ్డు పనులు సాగనివ్వట్లేదని చెప్పారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ వెంకటస్వామి పంట కాలువను రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ గరుగు మల్లేశం అనే రైతును భయభ్రాంతులకు గురిచేసి పోలీస్ స్టేషన్ కు పంపించడం సరికాదని, రైతుల అనుమతి లేకుండా ఎవరు పంచాయతీ రోడ్లు వేయడానికి వీలు లేదని అన్నారు. రైతుల అంగీకా రంతో పనులు చేయాలని గుత్తేదారుకి సూచించారు. పంట కాలువకు ఇరువైపులా 6 ఫీట్ల దారి ఉంటుందని ఆ ధారితోనే సరి పెట్టుకోవాలని రైతులందరికీ సూచించారు.

**మా భూమిలో రోడ్డు వెడల్పు చేయద్దు సారు..**

రైతు గరుగు మల్లేశం తల్లిదండ్రుల తో పాటు తన భార్యా, పిల్లలు తన వ్యవసాయ భూమిలోకి పరిశీలనకు వచ్చిన తాసిల్దార్ ను క్రిమిసంహారక మందు డబ్బాలతో అడ్డుకున్నారు. మమ్ములను రాత్రికి రాత్రి పోలీస్ స్టేషన్కు పంపించి భయభ్రాంతులకు గురిచేసి మా వ్యవసాయ భూమిలో నుంచి రోడ్డు వేస్తున్నారు సారు ఇంతకుముందే ఈ పక్క నుండి రోడ్డు వేశారు. అప్పుడు నా వ్యవసాయ భూమిని కొంత కోల్పోయాను ఇప్పుడు ఈ పక్క రోడ్డు నాకు అవసరం లేదు అని విన్నవించుకున్నారు. ఒకవేళ మమ్ములను కాదు అని నా భూమిలోనుండి వెడల్పు రోడ్లు వేయాలని చూస్తే నేను నా కుటుంబ సభ్యులు పురుగుల మందు తాగి ఇక్కడే చస్తామని అన్నారు. ఇక రోడ్డు వెడల్పు పనులు సాగుతాయా ఆగుతాయా వేచి చూడాల్సిందే.



# భారీ వర్షాలతో రైతులకు తీరని నష్టం

### కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దయిన వరి ధాన్యం

**కోత దశలోనే భారీ వర్షాలుమొదటి వర్షానికి నెలకొరిగిన వరి పంటలుదిక్కుతోచని స్థితిలో రైతులుపెట్టుబడులు కూడా రాని పరిస్థితిలో రైతులు**

**గణపురం ప్రజాజ్యోతి మే 17:** అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు బోరుమంటు న్నారు. చేతికందిన పంట కళ్ళముందే నేలపాలు కావడంతో విలసిస్తున్నారు. ధాన్యం తడిసి ముద్దవడంతో పంటల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని, పెట్టుబడులైనా వస్తాయోరావోనని కలత చెందుతున్నారు భారీగా కురుస్తున్న వర్షాలతో రైతన్నలు అవస్థలు పడుతున్నారు. బారీ వర్షం వల్ల ధాన్యం గింజలు నేల రాలి మొలకలు వచ్చాయి. వరి పంటలు పూర్తిగా నేలవాలాయి. గణపురం మండలం లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అరబోయగా ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయి నీటిలో తేలియాడింది.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారీ నష్టం వాటిల్లింది.





# రాంపురం కొనుగోలు కేంద్రం అవకతవకలపై ఫిర్యాదు

**- విచారణ చేపట్టిన జిల్లా అధికారిని అడిషనల్ డీఆర్డీవో జయశ్రీ**



**మరిపెడ,మే17(ప్రజాజ్యోతి):**

నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ మార్గాన ట్రక్ షీట్లు పొందారంటూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామ జీవన జ్యోతి కోనుగోలు కేంద్రానికి చెందిన ఇద్దరు నిర్వాహకులు కంసాని జ్యోతి, సుధగాని నీలమ్మ, పట్ల బాలమ్మ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదుపై స్పందించిన ఉన్నతాధికారులు శనివారం రాంపురం గ్రామంలో రైతుల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో రాంపెల్లి రవి 284 బస్తాల ధాన్యం,రాంపెల్లి బుచ్చిరాములు 158, రాంపెల్లి కపిల్ 40,బొమ్మగాని రవి 295, దొమల సత్తయ్య 233,దొమల సోమయ్య 292,రాంపెల్లి కార్తిక్ కపిల్ 108ధాన్యం బస్తాలు మొత్తం 1410 బస్తాలు కొనుగోలు కేంద్రానికి రాకుండానే ట్రక్ షీట్లు ఇచ్చినట్లు తెలుస్తోంది.అయితే ఈ ట్రక్ షీట్ల విషయంపై ట్యాబ్ ఆపరేటర్ గంగరాజు, ఇంచార్జి శోభను అధికారులు వివరణ కోరగా ఈ నెల 10వ తేదీన తమకు ట్రక్ షీట్లు కావాలని ఓ వ్యక్తి అడుగుతున్నారని,మిగతా సభ్యులకు తెలిపామని,అనంతరం 12వ తేదీన వారికి నాలుగు ట్రక్ షీట్లు ఇచ్చామని, వారు ప్రయివేటు వాహనాల్లో సుమారు 565క్వింటాళ్లు, 1410బస్తాలు మిల్లుకు తరలించినట్లు వెల్లడించారు. దీనిపై మిగత నిర్వాహక కమిటీ సభ్యులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని సదరు వ్యక్తికి ట్రక్ షీట్లు అడుతున్నారని తెలిపారని,కానీ ట్రక్ షీట్లు వారికి ఇస్తున్నట్లు తమకు చెప్పలేదని స్పష్టం చేశారు.కాగా పైన తెలిపిన రైతుల తాలూకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి రాలేదని, వారికి బస్తాలు కూడా కేటాయించలేదని వారికి ఎలా ట్రక్ షీట్లు ఇచ్చారో తమకు తెలియదని లిఖిత పూర్వకంగా విచారణ అధికారులకు సమర్పించారు. ఈ మేరకు విచారణ అధికారిణి అడిషనల్ డీఆర్వో జయశ్రీ కొనుగోలు కేంద్రంలోని ఎంట్రి బుక్ పరిశీలించగా ఆరోపించబడిన రైతులకు సంబంధించిన ధాన్యం ఎంట్రీ కాలేదని నిర్ధారణైంది. ఈ మేరకు రిపోర్డు నమోదు చేసుకున్న అధికారులు నివేదికను ఉన్నతాధికారులకు అందించిన తదుపరి వారి ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామన్నారు.

# కబ్జాకు గురైన కాలువలను పరిశీలించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

**హసన్ పర్తి, మే-17(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో పెద్ద చెరువు కింద కాలువల పారకంతో చెరువు కింద వ్యవసాయ భూములు అన్ని సాగు చేయబడేది.గత కొంత కాలం నుండి ఎల్లాపూర్ పెద్ద చెరువు కింది కాలువలు కబ్జా చేయడంతో చెరువు కింది భూములు ఉన్న చిన్నపాటి రైతులు తమ వ్యవసాయ భూమిని సాగు చేసుకోలేకపోతున్నారు. ఈ విషయంపై గతంలో ఎల్లాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ కబ్జా అయిన కాలువల గురించి రెవిన్యూ అధికారులకు తెలపడం జరిగింది. ఈ విషయంపై స్పందించి ఈ రోజు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్మెంట్ అధికారులు పరిశీలించారు. కాలువలను కబ్జా చేసిన వారికి నోటీసులు ఇస్తామని వారం రోజుల్లోగా ఈ సమస్యకు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలు , గ్రామ రైతులు ఎల్లాపూర్ లో కబ్జా అవుతున్న చెరువు పారకం కాలువలను , కబ్జా అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని పెద్ద ఎత్తున గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు నేదునూరి సునీల్,హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు నేదునూరి శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ భాషబోయిన కుమారస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్దేవానబోయిన కుమారస్వామి, ఎర్ర ప్రకాష్, దుర్గాప్రసాద్, మోతె మధుసూదన్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద రాజేశ్వర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బందెల

**హసన్ పర్తి, మే-17(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హన్మకొండలోని వరద రాజేశ్వర్ రావు నివాసంలో రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ వరదన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీకి ఆయన సేవలు మరెన్నో కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బొజ్జ సమ్మయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు భూపాల్ రెడ్డి, మల్లం కుమార్,



అంకెశ్వరపు సురేందర్, శ్యామ్, బొడ్డు ప్రసాద్, చింత దేవేందర్, ఆధరసాని శివాజీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి**

**పెద్దపల్లి లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 17:**
కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి డిమాండ్ చేశారు. శనివారంపెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది.సమన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహరించాడు. వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి లు మాట్లాడారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకం గా, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై, మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా, రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు. నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయన్ని అన్నారు.1947 లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ కు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని,1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు. 2004 లో శాంతి చర్చలు జరిగాయి. వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడు. తెలంగాణ గురుంచి మాట్లాడితే, ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లి లలిత కను 17 ముక్కలుగా నరికి చంపారని, గద్దర్ ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురించేసిందని అన్నారు.హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు.ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు. కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఎఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఓపెన్ కాస్ట్ లను రద్దు చేయాలనీ,రైతులు,కౌలు రైతులు,మహిళలు, విద్యార్థులు, అసంఘటిత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉదృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు.

# పశువుల పెంపకానికి ప్రోత్సాహం

**-ఎన్ఎల్ఎం కింద రాయితీపై రుణాలు మంజూరు**

**-ఆన్లైన్ విధానంలో దరఖాస్తుల ఆహ్వానం**

**-అవగాహన లేమితో నామమాత్రపు స్పందన**

**జగిత్యాల, మే 17:** రోజురోజుకూ పెరుగుతున్న మాంసం వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని పశువుల పెంపకానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మాంసం ఉత్పత్తిని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. పశువులతో పాటు మేత, దాణ లభ్యతను పెంచేందుకు జాతీయ పశు సంపద మిషన్ (ఎన్ఎల్ఎం) ద్వారా రుణ అవకాశం కల్పిస్తోంది. పశువుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్(ఎన్ఎల్ఎం) ద్వారా రుణాలను మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగా గొర్రెలు, మేకలు, పొటేళ్లు, నాటు కోళ్లు, పుంజులతో పాటు పశుగ్రాసం, దాణా పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహం కల్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైన ఈ పథకాన్ని పశు సంవర్ధక శాఖ అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. పశువుల పెంపకానికి ఆసక్తి ఉన్న వారికి సబ్సిడీపై రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తోంది.

**రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు సబ్సిడీ**

ఎన్ఎల్ఎం పథకం ద్వారా రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు సబ్సిడీని మంజూరు చేస్తుంది. లబ్ధిదారుడికి విడతల వారీగా సబ్సిడీ అందించనున్నారు. యూనిట్ నెలకొల్పిన తర్వాత సబ్సిడీ వచ్చే వరకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పర్యవేక్షిస్తుంది. యూనిట్ స్థాపించేందుకు ఆసక్తి ఉన్న వారు సంబంధిత వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు ఎటువంటి ఫీజు ఉండదు. దరఖాస్తుదారుడు ఫొటో, అడ్రస్, ఆధార్ కార్డు, బ్యాంక్ స్టేట్మెంట్ తదితర పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

**స్వల్ప సంఖ్యలో లబ్ధిదారులు..**

కేంద్ర ప్రభుత్వం పశువుల పెంపకానికి ప్రోత్సాహకంగా ఎన్ఎల్ఎం పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి సబ్సిడీ అందిస్తుంది. పథకాన్ని ప్రారంభించి రెండు, మూడేళ్లు గడుస్తున్నప్పటికీ సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది లబ్ధి పొందడం లేదు. జిల్లా వ్యాప్తంగా పథకం లబ్ధిదారులు స్వల్ప సంఖ్యలోనే ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా రెండు సంవత్సరాలుగా ఈ పథకం కింద 246 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 38 యూనిట్లు గ్రౌండింగ్ అయినట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు అంటున్నారు. అయితే మంజూరు లభించిన తర్వాత 9 నెలల లోపు యూనిట్ నెలకొల్పితేనే బ్యాక్ ఎండ్ సబ్సిడీ జమ అవుతుందంటున్నారు.

## నూతన సిఐ రామకృష్ణని

# కలిసిన నాయకులు

**జమ్మికుంట, మే17( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణ సీఐ సాధారణ బదిలీలో వరగంటి రవి బదిలీ కాగా అతని స్థానంలో నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ రామకృష్ణ కి ఇల్లంతకుంట దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటి మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, దేశిని రాధ -సదానందం,ఎలగంతుల సరూప -శ్రీహరి, పిట్టల శ్వేత -రమేష్,పొనగంటి సారంగం,కుడాది రాజయ్య, గుల్లి పూలమ్మ- మొగిలి, దిడ్డి రామ్మోహన్, రవికంటి రాజు తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరి కొనుగోలులను వేగవంతం చేయాలి

**బిజెపి పార్టీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 17:**హరి కొనుగోలు కేంద్రాల్లో గల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేపట్టి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని భారతీయ జనత పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేట్ మాజీ ఎంపిటిసి గూడెం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున సందర్శించారు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి రఫీ మండల ఉపాధ్యక్షులు జంగ కిరణ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సల్పాల బాలకృష్ణ ఓర్పుల శ్రీనివాస్ నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు మహేంద్ర చారి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.